# నాలో నాలో నడుమ......

— ఎమ్. నాగమల్లీశ్వరి




తెలిసీ తెలియని వయసులో
తారసపడే కొందరు వ్యక్తులూ—జరిగే కొన్ని సంఘటనలూ
ఇసుకమీద కాలి గుర్తులు!
అవి చెరిపేసుకొని మనిషి నదిలా సాగిపోవాలి
* * *

చిక్కబడుతోన్న శబ్దాల నేపథ్యంలో—
తెల్లటి కాగితంమీద పరుచుకున్న నీలం
అక్షరాలలా, నీళ్ళమీద తేలుతున్న ఎర్రెర్రటి
పూలలా, నల్లటి తారురోడ్డుమీద తామర
ముగ్గులా ఆమె — నడిచివస్తూ!


డా॥ ఇండ్ల రామసుబ్బారెడ్డి

M.D. (PSYCH.), D.P.M. (NIMHANS), F.I.P.S.
**PSYCHIATRIST**
VISHNUVARDHANARAO STREET, SURYARAOPET
VIJAYAWADA – 520 002.

## రూ. 1,725/- విలువైన కైనెటిక్ మిక్సీ బహుమతికి అర్హమైన కథ




చూపుల మలుపుల్లోంచి ఆమెను చూస్తున్న 'శ్రీ' మనసు జారుతోంది; జారుతోన్న మనసు జావళీలు పాడుతోంది!

గుండెల్లోకి పంప్‌వేసినట్టు ఉద్వేగం!

పూలు పరచిన సోయగం ఆమెలో!

నైట్‌క్వీన్ పరిమళం దగ్గరయినట్టు—ఆకాశం వొంగి భూమిని తాకినట్టు, ఆమె దగ్గరగా—మరింత దగ్గరగా వచ్చి నించుంది.

"హాయ్..." సంతోషపు పలకరింపు!

కళ్ళెత్తి చూసి చిన్నగా నవ్వింది ఆమె సమాధానంగా—భుజానికి వేళ్ళాడుతోన్న బాగ్ మరో భుజానికి మార్చుకుంటూ!

ఆమె మొహంలోకి పరికించి చూసింది 'శ్రీ'.

అదే స్టైయిలు—పాతికేళ్ళ యవ్వనం పోత పోసినట్టు!

ఆమె నడుస్తోంటే సంద్రపు అలల్లా కదులుతున్నాయి చీర కుచ్చెళ్ళు. పసుపురంగు శరీరాన్ని కూడా రంగు చీరలో ప్యాక్‌చేసినట్లుగానే—కదులుతున్న కాళ్ళకి లయగా ఊగుతున్న ద్రాక్షగుత్తుల్లాంటి గుండెల్ని డబుల్ స్ట్రిప్ బ్రాలో బంధించింది. వాగులా సాగే నడుము; బరువుగా చలించే వెనుకభాగం—చూడటానికి రెండుకళ్ళూ చాలవన్నట్లు!

బహుమతులు అందజేస్తున్నవారు

YOU JUST CAN'T DIGEST UNLESS YOU MIX 'N' GRIND



KINETIC
KITCHEN MACHINE



**Highlights**
★ 450 Watts ★ Motor-ISI Standards
★ Blades and Jars of top grade Stainless Steel
★ Double Locking System ★ Overload Protection
★ 3 Jars for different operations

**Marketed by**
KINETIC MARKETING ASSOCIATES
7-148/2, Nagendra Nagar, Habsiguda,
Hyderabad-500 007. Phone: 852997

PRASAD & RK

కొన్ని విషయాలు చాలా చిత్రంగా వుంటాయి. శ్రీ ఆమెను దాదాపుగా ఆర్నెల్లనుంచి చూస్తోంది. ఒకే బస్స్టాపులో ఒకే బస్ ఎక్కుతారు. అంతే–అంతకుమించిన పరిచయం లేదు. ఆమె ఎక్కడ వుంటుందో, ఎక్కడ పనిచేస్తుందో కూడా తెలియదు. అలా చెప్పాలంటే–ఆ బస్స్టాపులో చాలామంది బస్సెక్కుతారు. వారితోనూ పరిచయం లేదు. ఇంకా చెప్పాలంటే వారెవరూ గుర్తుండలేదు. కాని ఆమె ... ఆమెలో ఏదో ప్రత్యేకత వుంది. మళ్ళీ మళ్ళీ చూడాలనిపిస్తోంది. ఒక్కొక్కసారి సిగ్గు కూడా సంభాషణకి ప్రతిబంధకమవుతుంది. అందుకే పరిచయం చేసుకోలేకపోయింది. అప్రయత్నంగా ఆమె వైపు చూసింది. మొహం మీద పడుతున్న ముంగురులను వెనక్కు తీసుకోవడంతో బంగారం చెవిరింగు ఎండకు తళుక్కుమని మెరిసింది.

ఒక్కక్షణం 'శ్రీ' గుండె లయతప్పింది.

'ఆడపిల్లనయిన నేనే ఆమె వైపు అంత ఆర్తిగా చూస్తున్నాను. ఇహ మగవాళ్ళ సంగతి...' శ్రీ ఆలోచనలకు గండిపడింది.

'అసలు నేనే మగవాడ్నయి వుంటే ఈపాటికి ఆమెని ...' శ్రీ ఆలోచనలు అక్కడే చిక్కుకుపోయాయి.

– ఏవేవో ఊహలు, మనసునీ తనువునీ వేడెక్కిస్తూ!

సరిగ్గా అప్పుడే జరిగిందిది. "హలో..." అన్న పిలుపు చెవి దగ్గర గుసగుసగా!

కళ్ళు తెరిచింది–ఎదురుగా ఆమె.

అప్పుడు గమనించింది శ్రీ – చుట్టూ వున్న వాతావరణంలో హఠాత్తుగా వచ్చిన మార్పు.

ఎవరో తరుముకొస్తున్నట్టు ఎవరికి వారే హడావిడిగా వెళ్ళిపోతున్నారు. మత కలహాలు ప్రారంభమైనప్పుడు పట్టణ వాతావరణం అలాగే వుంటుంది. అటువంటి ప్రమాదాన్నే శంకించింది శ్రీ. అదే మాట అడిగింది.

"అయోధ్యలో మసీదుని పగలగొట్టారట..."

ఒక్కసారిగా గుండె గుభేలుమంది. దాని పర్యవసానమేమిటో తెలుసు ... ఎన్ని అల్లర్లు, అలజడులు, దహనకాండలు, అత్యాచారాలు, హత్యలు – దానిని సాకుగా చేసుకుని సంఘ విద్రోహశక్తులు ఎంతగా విజృంభించేదీ తెలుసు! ఆకులా కదిలిపోయింది శ్రీ. అప్పటికే ఆ బస్స్టాపు ఖాళీ అయింది. రోడ్డుమీద బస్లన్నీ అదృశ్యమయ్యాయి. ఆటోలు, స్కూటర్లు, కార్లు ప్రాణభీతితో పరుగెత్తుతున్నాయి. ఉప్పెన విరుచుకుని మీద పడుతుంటే ఆ ఉప్పెన నుంచి తప్పుకోవడానికి పరిగెత్తినట్లు పోతున్నారు జనం.

"మీరు ఎక్కడ్నుంచి ..." అడిగిందామె.

చెప్పింది శ్రీ.

ఆ సమాధానం విన్న ఆమె ముఖంలో గబగబా రంగులు మారాయి. కారణం – బయల్దేరిన చోటు నుంచి చేరవలసిన చోటుకి వెళ్ళడానికి అక్కడ బస్ మారుతుంది. ఈ పరిస్థితిలో అంత దూరం వెళ్ళడమంటే మాటలు కాదు. ఆ మాటే అన్నది శ్రీని ఉద్దేశించి. మళ్ళీ అన్నది – "ఇది మాటలతో అయ్యేది కాదు. తొందరగా మా ఇంటికి వెళ్దాం, తర్వాత ఆలోచిద్దాం" అంటూ 'శ్రీ' ఆలోచనలతో ప్రమేయం లేకుండా బయల్దేరదీసింది.

వాకబుల్ డిస్టెన్స్లోనే వుంది ఆమె అపార్ట్మెంట్!

సింగిల్ బెడ్రూమ్–నేలమీద కార్పెట్; సోఫాలు; పోర్టబుల్ కలర్

టి.వి; మరి నాలుగు అడుగులు లోపలికి వేస్తే హాలుని రెండుగా చేస్తూ కర్టెను; ఆ కర్టెను వెనుక డైనింగ్ టేబుల్ – ఎదురుగా క్రోకరీ రాక్!

సామాను సర్దుకోవడంలో పొందిక కనిపిస్తోంది; కుషన్స్–నాప్‌కిన్స్ ఎన్నికలో ఆమె అభిరుచి కనిపిస్తోంది. ఎంట్రెన్స్‌లోనే ఓ మూలగా చెప్పల్స్ రాక్ వుంది. ఆమె కాళ్ళకున్న చెప్పలు అక్కడ విడిచి హవాయి చెప్పలు వేసుకుంది.

"లోపలికి రండి ..." అంటూ బెడ్‌రూము తలుపు తెరిచింది. లోపల సింగిల్‌కాట్ ... పక్కనే ఇంగ్లీషు నవలలు వున్న రాక్ ... గోడకి వార్డ్‌రోబ్ ... పక్కనే స్టీలు అల్మైరా ... అటాచ్డ్ బాత్‌రూమ్.

బెడ్‌రూము పక్కన కిచెన్.

"హడావిడి తగ్గిన తర్వాత వెళ్దురుగాని ... అప్పటివరకూ ఇక్కడే కాల క్షేపం చేయండి" అంటూ నైటీ తీసుకొని బాత్రూమ్‌లోకి వెళ్ళింది. తన ఒంటిమీదున్న డ్రెస్‌ని నీట్‌గా మడతపెట్టి హేంగర్సుకి తగిలించింది. తనే కాఫీ కలుపుకొచ్చింది. అప్పుడు అడిగింది 'శ్రీ' వివరాలు.

ఓ ప్రైవేటు స్కూలులో టీచరుగా పనిచేస్తోంది శ్రీ. ఇంకా పెళ్ళి కాలేదు.

ఆమె–దీపిక. హౌసింగ్ ఫైనాన్సింగ్ సొసైటీలో సెక్షన్ ఆఫీసర్. ఆమె కూడా అవివాహితే.

'శ్రీ' ఇంగ్లీషు నవలలు చదవదు. 'దీపిక' చదువుతుంది. 'శ్రీ'కి రాజకీయాలు తెలియవు. 'దీపిక' కి పొలిటిక్స్, స్పోర్ట్స్ కరతలామలకం. అయినా సంభాషణను ప్రారంభించింది – 'శ్రీ'కి ఇష్టమయిన సబ్జక్టు 'సినిమా' గురించి. ఇద్దరూకలిసే భోజనం చేశారు – కొద్దిసేపు టి.వి. చూశారు. సాయంత్రమయింది. నగరంలో ఉద్రిక్తత పెరిగింది; కర్ఫ్యూ విధించారు. 'శ్రీ' ఇంటి అడ్రస్ తీసుకొని, ఆ ప్రాంతంలోనే వుంటున్న తన కొలీగ్‌కి మెసేజ్ పాస్ చేసింది – 'శ్రీ' వాళ్ళ ఇంటి దగ్గర చెప్పమని!

చూస్తుండగానే పరిస్థితి మారిపోయింది. కర్ఫ్యూ అమలులో వున్నా హత్యలు–దోపిడీలు ఉధృతమయ్యాయి. దీపిక అపార్ట్‌మెంట్ తలుపు గడియపడింది. అల్లరి మూకలు లోపలికి రాకుండా ఎంట్రెన్స్ గేటు తాళం వేశారు. బాహ్య ప్రపంచానికి దూరంగా – సింగిల్ బెడ్‌రూమ్ అపార్ట్‌మెంటులో శ్రీ, దీపిక!

దీపిక కనిపించినంతసేపూ ఆమె వెనకాతలే 'శ్రీ' చూపులు. ఆమె ప్రతి కదలికలోనూ 'శ్రీ'కి కొత్తదనాలు కనిపిస్తున్నాయి. మనసులో మత్తెక్కిస్తున్నాయి.

"శ్రీ ... రెండు మూడు రోజులవరకు మనకు ఈ హౌస్ అరెస్ట్ తప్పేట్లు లేదు. నెల రోజులవరకు పచారీ సరుకులున్నాయి, వారం వరకు కూరగాయలున్నాయి. పాలొక్కటే ప్రోబ్లెమ్... అది కూడా ఇన్‌స్టాంట్ మిల్క్ ప్యాకెట్ వుంది. రెండ్రోజుల వరకు ఇబ్బంది లేదు. నీవు ఒంటి మీద చీర తీసేసి నా నైటీ వేసుకో ... నీకు కార్డ్స్ వస్తే ఆడుకుందాం; లేకుంటే కొత్తరకాల వంటలు ఎక్స్‌పెరిమెంట్ చేద్దాం" అంటూ నైటీ తీసి ఇచ్చింది. ఆమె ఇచ్చిన చనువు, మాటలలో చూపిస్తున్న చొరవతో 'శ్రీ' సిగ్గు పటాపంచలయింది.

దీపిక నైటీలో శ్రీ ...

ఆ రాత్రికి ఫ్రైడ్‌రైస్ చేసింది దీపిక. కొంతసేపు టి.వి. చూశారు. మరికొద్దిసేపు 'శ్రీ' పనిచేస్తున్న స్కూలు గురించి – శ్రీ ఫ్యామిలీ గురించి మాట్లాడుకున్నారు.

అక్కడ వున్నది సింగిల్‌కాట్ ... ముందు ఆ మంచంమీద పడుకోవ డానికి సందేహించింది 'శ్రీ'. కాని దీపిక మాట కాదనలేకపోయింది.

ఆ సింగిల్‌కాట్ మీద ... దీపిక పక్కనే పడుకుంది.

'శ్రీ'కి ఇదంతా కొత్తగా వుంది, వింతగా వుంది, గిలిగింతగా వుంది. 'దీపిక' ఎవరో తెలియకపోయినా ఆమెపట్ల అడ్మిరేషన్ వుండేది; అటు వంటి ఆమె మంచంమీద తాను ...

తనకి తెలియకుండానే శ్రీలో ఏదో సంచలనం, ఎక్కడనుంచో కలు గుతోంది ఈ పులకింత. ఎక్కడలేని ఉత్సాహం వస్తోంది ఒంట్లోకి.

సింగిల్‌కాట్ అయినందున తనని ఒరుసుకుని పడుకున్నది దీపిక. ఆమె ఊపిరి తనకి వెచ్చగా తగులుతోంది – పరవశింపజేస్తోంది! కళ్ళ మీదకు నిద్ర తొంగి చూడటంలేదు. తాను కదిలితే ఆమెకి ఎక్కడ డిస్టర్బెన్సో అని అలాగే కదలకుండా పడుకుంది. ఆమె ఏం చేస్తూందోనని ఓరగా చూసింది. పక్కకి ఒత్తిగిలి నిద్రపోతోంది. అలా ఒత్తిగిలడంలో ఓ కాలు కొద్దిగా మడతవేసింది. దానితో నైటీ తొలగింది. తొడలవర కులనాచ్ఛాదితంగా – పాలిష్ కొట్టిన పసుపుకొమ్ములా! నైటీ బటన్స్ కూడా సరిగా లేవు.

ఆమె అందాన్ని మరో కోణం నుంచి చూస్తోంది 'శ్రీ'. అప్పుడు


## 10% డిస్కౌంట్



కైనెటిక్ ఎయిర్ కూలర్

కైనెటిక్ ఎయిర్ కూలర్లు, వాషింగ్ మెషీన్లు, కిచెన్ మెషీన్ల కొనుగోలుపై 10 శాతం తగ్గింపు పొందండి !

పాఠకుని పేరు :.................................

పూర్తి చిరునామా :.................................

.................................

మీ దగ్గరలోని కైనెటిక్ డీలర్‌కి ఈ కూపన్ అందజేయండి



కైనెటిక్ వాషింగ్ మెషీన్

ప్రత్యేక సూచన : ఈ కూపన్ వినియోగించుకున్న ప్రతి 25 మందిలో ఒకరికి లక్కీడిప్ ద్వారా కైనెటిక్ కంపెనీ నుండి సర్‌ప్రైజ్ గిఫ్ట్ అందజేయబడుతుంది. కనుక మీ పూర్తి చిరునామా మరువవద్దు.

జరిగిందిది: దీపిక నిద్రలోనే యాదృచ్ఛికంగా వేసిందో - కావాలనే వేసిందో చేతిని 'శ్రీ' మీద వేసింది.

గుండెలమీద తొలిసారిగా పరాయి వ్యక్తి చేయి–

ఒళ్ళంతా ఝల్లుమన్నట్లయింది. ఒంట్లో కరెంటు పాకినట్లు, మత్తుగా వుంది - మధురంగా వుంది - చెవుల్లో ఏదో హోరు!

శ్రీ నుంచి ప్రతిస్పందన లేకపోవడంతో, ఆ మత్తునుంచి తేరుకునే లోపలే గుండెల మీద చేయి నడుంమీదకి జారింది; నిద్రలోనే దగ్గరకు లాక్కుంది.

ఆ స్పర్శ మధురంగా వుంది. ఒంటిమీది చేతిని తొలగించాలనిపించ లేదు.

నడుంమీంచి చెయి కొండెక్కి ... లోయలో దిగి ... మళ్ళీ కొండెక్కి ఆగిపోయింది.

ఎత్తయిన గుండెలు ... నైటీమీంచే గాఢంగా ఒత్తిడి.

గుండెకి చిల్లుపడ్డట్టు ... ఊపిరితిత్తులు చిరిగిపోయినట్టు ... వెచ్చ బడ్డ తనువులో కోరికల సెగలు!

ఆమెని రెసిస్ట్ చేసే శక్తి శ్రీలో లేదు. తీయగా మూల్గుతూ ఆమె భుజం చుట్టూ చేతులు బిగించింది.

నలిగిపోతూ ... కాలిపోతూ ... సెగలమధ్య ... రెండు తనువుల రాపిడిలో ... నిప్పుల కొలిమిలో ... కాలి ... చల్లారి ... అలిసి ... ఒకరి కౌగిలిలో మరొకరు ఒదిగిపోయారు.

ఆ రాత్రి అలా తెల్లవారింది ...

మరో నాలుగురోజులకిగాని కర్ఫ్యూ సడలించలేదు.

* * *

"ఈ సమాజం ఓ ఆడదాని జీవితంలోకి అడుగుపెట్టే మరో స్త్రీని ... ఎంత హీనంగా, నీచంగా చూస్తుందో, కించపరుస్తుందో నాకు తెలుసు. తెలిసీ - అన్నీ తెలిసీ - అన్నింటికీ సిద్ధపడి, సమాజం వేసే వెలిఫీఠం ఎక్కడానికి సిద్ధపడ్డానంటే 'పిచ్చిది' అని కొట్టిపారెయ్యకు. బాగా ఆలోచించి, ఆలోచించి నేను తీసుకున్న నిర్ణయం ఒక్కటే: నాకు నువ్వు కావాలి - నువ్వు కావాలి; ఖచ్చితంగా -మరీ ఖచ్చితంగా! రాజీపడో-బాధపడో-చస్తూ బ్రతకడంకంటే ఎంతకన్నా తెగించి, మనసు పడ్డట్టు బ్రతికెయ్యడాన్ని నేను కోరుకుంటున్నాను. నా హృదయమంతా నిండిన నిన్ను చూడకుండా వుండలేను. ఇంత జరిగాక ఏం జర గలేదనుకోను. అలాగని నన్ను నీవు పాడుచేశావని నేను అనను. ఎందుకంటే మీతో పరిచయానికి ముందే నాకు తెలియకుండా నిన్ను ఆరాధిస్తున్నాను. అంతా నా ఇష్టప్రకారమే జరిగింది. నా మెడలో మీరు మూడు ముళ్ళు వేయాలి. నన్ను కాదని మీరు పెళ్ళిచూపులకి, మీ ఇంటికి వెడితే నేను బ్రతకలేను..." - 'శ్రీ'

దీపిక మొహంలో అప్పటివరకూ వున్న గ్లో-సంతోషపు మెరుపూ, శాంతి, నెమ్మదీ కలగలసివున్న ఓ కాంతి చప్పన ఆరిపోయాయి. ఆనందమంతా ఇంకిపోయి ఎప్పట్నించో నీళ్ళులేక ఎండి, బీటలువారి పగుళ్ళు తీసిన-భూమిలా అయిపోయింది ఆమె వదనం.

"శ్రీ - ఎంత అమాయకురాలివమ్మా, సముద్రతీరాన ఎందరివో కాలి గుర్తులు; కడలి కెరటాలు ఆ కాలి గుర్తుల్ని తుడిచేస్తాయి. అలాగే మనకూ జీవితంలో ఎందరో తారసపడతారు; ఎన్నో సంఘట నలు అనుభవంలోకి వస్తాయి. అన్నిటినీ హృదయానికి తీసుకోగూడదు. జీవితమంటే గిలిగింతలు-కౌగిలింతలు-చుంబనాలే కాదు; సమాజం-జీవితానికి భద్రత-పిల్లలు-సోషల్ స్టేటస్ వగైరా వగైరా..." - దీపిక.

* * *


ఎమర్జెన్సీ వార్డ్...

పాయిజన్ కేసు ....

పేషెంట్: శ్రీ

* * * *

## ఇద్దరు స్త్రీల మధ్య లైంగిక సంబంధమా? అటువంటి సంబంధం వున్నవారు వైవాహిక జీవితానికి అర్హులా? పొరపాటున అలాటి వారు పెళ్లి చేసుకుంటే వారి దాంపత్య జీవితం సజావుగాసాగుతుందా?



# ఈ ప్రశ్నలకు ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి వివరణ:

ఈ కథలో వలె ఇద్దరు స్త్రీలు కలిసి లైంగిక తృప్తి పొందే మానసిక వైపరీత్యాన్ని 'లెస్బియనిజమ్' అంటారు. మగవారిలో తరచుగాను, ఆడవారిలో అరుదుగాను జరిగే ఇలాంటి అసహజమైన స్వలింగ సంపర్కాలు (HOMSEXUALITY) మానసిక వైద్యుల దృష్టికి అప్పుడప్పుడూ చికిత్స కొరకు వస్తుంటాయి.

ప్రఖ్యాత సెక్సాలజిస్టు 'కిన్సే' పరిశోధనల ప్రకారం నూటికి యాభై శాతం మగవారిలోను, పాతిక శాతం ఆడవారిలోను జీవితంలో ఒకసారి కాకపోతే ఒకసారయినా, ఇలాంటి స్వలింగ సంపర్కాలు జరిగినట్టు బయటపడింది. మన దేశంలో, మన సాంప్రదాయాలు, కట్టుబాట్లు వల్ల హోమోసెక్సువాలిటీ విషయంలో, పాశ్చాత్య దేశాలతో పోల్చి చూస్తే తక్కువైనా, అందరూ అనుకున్నంత తక్కువ శాతం మాత్రం కాదు. మన దేశంలో యాభై పురుష స్వలింగ సంపర్కాలుంటే ఒకటి–రెండు స్త్రీ స్వలింగ సంపర్కాలు మాత్రమే జరుగుతున్నట్టు కొన్ని పరిశోధనలు వెల్లడించాయి.

చరిత్ర తిరగేసి చూస్తే, క్రీస్తుకుపూర్వం 6వ శతాబ్దంలో మొదటిసారిగా స్త్రీల స్వలింగ సంపర్కానికి సంబంధించిన విషయాలు 'సాఫో' అనే గ్రీకు కవయిత్రి, తన కవితలలో వెల్లడించారు. 'లెస్బాస్' అనే ద్వీపంలో ఆమె కొందరు స్త్రీలతో కలిసి జీవించినప్పుడు ఈ విషయాన్ని కనుగొనడంవల్ల ఈ రతిక్రియను 'లెస్బియనిజమ్' అని లేదా 'సాఫిజమ్' అని అంటారు.

ఏ కారణాలచేత కొందరు స్త్రీలు ఇలాంటి అసహజమైన స్వలింగ సంపర్కానికి అలవాటుపడతారనే దానికి ఖచ్చితమైన సమాధానం లేదు. పరిస్థితుల ప్రభావం వల్లనో, చిన్నతనం నుంచి పెరిగిన పరిస్థితులవల్లనో, కొందరు స్త్రీలు ఇలాంటి దానికి లోను కావచ్చు. లేడీస్ హాస్టల్స్‌లోను, స్త్రీల జైళ్లలోను, స్త్రీల వసతి గృహాలలోను, ఇలాంటి అనుభవాలు జరిగేదానికి అవకాశాలెక్కువ. ఇలాంటి విషయాలు మూడో కంటికి తెలియకుండా గుట్టుచప్పుడు కాకుండా జరిగిపోతుంటాయి.

వుమెన్స్ మూవ్‌మెంట్‌లోనూ, ఫెమినిస్టుల దృక్పథంలోనూ, ఈ 'లెస్బియనిజమ్' ఒక [illegible] ఆలోచననూ రేకెత్తించింది.

పురుషాధిక్యత వున్న సమాజంలో, పురుషాధిక్యతను సహించలేని, ఇష్టపడని కొందరు స్త్రీలు, తమ ప్రేమాభిమానాలను, తమను బానిసలుగా, సేవకులుగా చూసే పురుషులతో కాకుండా, తమను సమానంగా, తేడా లేకుండా చూసే స్త్రీలతోనే పంచుకోవాలనే ఒక తపన వారి మనసుల్లో అంతర్లీనంగా వుండి, వారిని ఇలాంటి అలవాటుకు పురికొల్పవచ్చనేది ఒక మానసిక సిద్ధాంతం. చాలామంది ఫెమినిస్టులు, స్త్రీల గుర్తింపు (Female Identity) కోసం, సహజమైన స్త్రీ–పురుష సంబంధంకంటే స్త్రీ–స్త్రీ సంబంధాన్నే ఒక జీవనమార్గంగా భావిస్తారు.

ఆడవారు కాని, మగవారు కాని అప్పుడప్పుడూ ఇలాంటి హోమోసెక్సువల్ అనుభవాలు రుచి చూస్తున్నా, మళ్లీ మామూలుగా తమ జీవిత భాగస్వామితో సహజమైన స్త్రీ–పురుష సంపర్కాలలో కూడా పాల్గొంటూ వుంటారు. ఇది వారికి ఒక వెరైటీ అనుభవమే తప్ప, జీవన విధానం మాత్రం కాదు. ఇలాంటి వారికి ఏ చికిత్సా అవసరంలేదు. అలా కాకుండా ఎల్లప్పుడూ స్వలింగ సంపర్కంపైనే ఆసక్తికలవారు దాన్నుండి బయటపడకపోతే భవిష్యత్తులో ఈ కథలో మాదిరిగా విషమ పరిణామాలకు గురయే అవకాశముంది.

సృష్టిలో సహజమైన–మధురమైన స్త్రీ–పురుషుల కలయికలోని ఆనందాన్ని తలచుకుని, అసహజమైన, అవాంఛనీయమైన ఈ స్త్రీ–స్త్రీ కలయికనుండి బయటపడేదానికి కృషి చేయాలి. దీనివల్ల సహజరతిలోని మాధుర్యాన్ని మిస్ కావడమే కాకుండా, వీరు గర్భవతులు, మాతృత్వంలోని మాధుర్యాన్ని కూడా జీవితాంతం మిస్ అవుతారు. మీ అంతకు మీరు ఈ సమస్యలోంచి బయటపడలేకపోతే సైకియాట్రిస్ట్‌ను సంప్రతిస్తే, బిహేవియర్ థెరపీ మరియు ఇతర మానసిక చికిత్సా పద్ధతుల ద్వారా తప్పకుండా వీటికి విముక్తి లభించి మీ లైంగిక జీవితాన్ని మధురాతి మధురంగా మార్చుకోగలరు.

**ముక్తాయింపు:** సాధారణంగా వయసొచ్చిన ఓ అబ్బాయిని, ఓ అమ్మాయిని కలిసి వుండనివ్వరు; ఎందుకంటే వయసు తొందరలో వారు హద్దు రేఖని అతిక్రమిస్తారని. అయితే, వయసొచ్చిన ఇద్దరు అమ్మాయిల్ని కూడా వారి ఇష్టానికి వారిని విడిచిపెట్టకూడదు. తరచుగా చెక్ చేస్తూ వుండాలి (అబ్బాయిల్ని కూడా!) ఇది తల్లిదండ్రుల/టీచర్ల బాధ్యత.

కొంతమంది అటు పురుషులతోను, ఇటు మరో స్త్రీతోను లైంగిక సంబంధం పెట్టుకుంటారు. అలా ఇద్దరితో సంబంధాలు పెట్టుకునే వారు ప్రయత్నిస్తే తొందరగానే స్వజాతి సంపర్కాన్ని వదులుకోవచ్చు. పురుషుల్ని తాకనీయని స్త్రీలుంటారు. వారు మరో స్త్రీని మాత్రమే దరిజేరనిస్తారు. అటువంటి "ట్రూలెస్బియన్స్" సైకియాట్రిస్ట్‌లను సంప్రతించడం చాలా అవసరం.

అన్నిటినీ మించి – ఈ కథలో "శ్రీ" ఆత్మహత్యాయత్నం చేసింది. జీవితంలో ఎవరైనా ఏ కారణాలవలనైనా ఆత్మహత్యకు పాల్పడితే ఆమె బంధువుల్ని/చుట్టుపక్కల వారు గమనించవలసిన విషయాలు: (1) ఆమె ఏ పాయిజన్ తీసుకున్నదో ఆ కంటెయినర్‌ని జాగ్రత్త చేయాలి. ఆ డబ్బా/ప్యాకెట్ మీద 'యాంటీడోట్' రాసి వుంటుంది. అవకాశం వుంటే మెడికల్ షాపులో ఆ యాంటీడోట్‌ని కూడా తీసుకుని డాక్టరు దగ్గరకు వెళ్లడం మంచిది.

(2) ఎంత చిన్న హాస్పిటల్ అయినా ఫర్వాలేదు, ముందుగా పేషెంటుచేత విషం కక్కించడం (స్టామక్ వాష్) చాలా అవసరం. తీసుకున్న మందుకి విరుగుడుగా 'యాంటీడోట్' వెంటనే ఇస్తే సత్ఫలితాలుంటాయి. ఎవరైనా మందు మింగితే వారి బంధువులు ఆ కంగారులో పై విషయాలు విస్మరిస్తారు. అందుకే ప్రత్యేకించి చెబుతున్నాను.